# గూగుల్ గూట్లో పర్‌ఫెక్ట్ పిక్సల్



**బ్రాండ్** అంటే క్రేజీగా ఫీల్ అవ్వని అబ్బాయిలు ఉండరు.. అమ్మాయిలైతే అసలు చెప్పనక్కర్లేదు. బ్యాండ్ బజాయించేస్తారు. అందుకే మొబైల్ కంపెనీలు తమ బ్రాండ్ ఫోన్లను సరికొత్త ఫీచర్లతో నిత్యం అప్‌డేట్ చేస్తూ మార్కెట్‌లో సందడి చేస్తుంటాయి. ఆ సందడి ఇప్పుడు గూగుల్ చేస్తున్నది. 'మేడ్ బై గూగుల్' అంటూ పిక్సల్ ఫోన్లు, ఇతర ఉత్పత్తుల విశేషాల్ని టెక్ ప్రియులకు పరిచయం చేసింది. వాటిలో ముందుగా మాట్లాడుకోవాల్సింది 'పిక్సల్ 9 సిరీస్' ఫోన్ల గురించే. యాపిల్‌కి పోటీగా ఆండ్రాయిడ్ ఓఎస్‌తో ఎప్పటి నుంచో మొబైల్ యూజర్లకు దగ్గరైంది. దాదాపు ఎనిమిదేండ్ల తర్వాత మస్తీ ఈవెంట్‌తో ఈ ఫోన్‌లోని ఫీచర్లను పరిచయం చేసింది.

**పిక్సల్ 9,** పిక్సల్ ప్రో, పిక్సల్ ప్రో ఎక్సెల్.. ఇవే మూడు మోడళ్లు. మొదటి రెండు ఫోన్‌లు 6.3 అంగుళాల తెరతో ముస్తాబైతే.. ప్రో ఎక్సెల్ మాత్రం 6.8 అంగుళాల స్టైలిష్ లుక్‌తో సిద్ధమైంది. ప్రాసెసింగ్ వేగాన్ని.. బ్యాటరీ మన్నికను పెంచేస్తూ ఫోన్లలో 'జీ4 టెన్సర్ చిప్' సెట్ వాడారు. అంతేకాదు.. రానున్న ఏడేండ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్‌ని ఫోన్లలో పొందొచ్చు. ఇక ఫోన్ కెమెరా విషయానికొస్తే.. మొదటి రెండు ఫోన్లలో 50ఎంపీ (మెయిన్), 49 ఎంపీ (అల్ట్రా వైడ్), ప్రో ఎక్సెల్ మాడల్ మరోటి (48ఎంపీ టెలీఫొటో) జతచేసి మొత్తం మూడు కెమెరాలతో ఫొటోగ్రఫీ ప్రియుల మదిని దోచుకునే ప్రయత్నం చేశారు. 5ఎక్స్ వరకూ దీంతో జూమ్ చేసి ఫొటోలు తీయొచ్చు. వీటి ప్రారంభ ధర సుమారు రూ.79,900.





శ్రావణ శుక్రవారం సందడి. ఇంటింటా కోలాహలం.
ఓ ముచ్చటైన ముత్తయిదువ అక్కడికొచ్చింది... వ్రతం పనుల్లో
తలమునకలైన ఆ ఇంటి ఇల్లాలితో మాటకలిపింది..
'ఏమ్మా, వరలక్ష్మి బాగున్నావా?' అంది పెద్దావిడ.
'నా పేరు అది కాదమ్మా' అన్నది ఆ ఇల్లాలు..

# నీవేనమ్మా.. వరలక్ష్మి



**'అష్టలక్ష్ములను** ఆవాహన చేసుకున్న అసలు లక్ష్మి అచ్చంగా నువ్వే. నువ్వేమిటి...
మన స్త్రీ జాతి అంతా లచ్చుమమ్మలే!
ఆ మాటకొస్తే నేనూ వరలక్ష్మినే..
ఏ ఇంట నువ్వు నవ్వుతుంటావో...
అక్కడ ఉండేది నేనే!
నీ నవ్వుల్లోనే కాదు.. నీలోనూ నేనున్నా!!
'అదెలా..?' అంటావేమో.. అయితే విను..

నేను శ్రావణ వరలక్ష్మిని. ఏడాదికోసారి ఇలా వచ్చి అలా వెళ్లిపోతాను. కానీ, అవనిలోని ఆడ కూతుళ్లంతా నా ప్రతిరూపాలే! ఆ మాటకొస్తే నా అసలు రూపాలే!!
యుగాల నుంచి అతివలను చూస్తున్నా కదా! స్త్రీ సాధికారతను ఏ నాగరికతా సహించలేదు.
అందుకే పేరుమోసిన నాగరికతలన్నీ కథల్లో శిథిలాల్లా మిగిలిపోయాయి.
మీ తరాన్ని చూస్తుంటే మాత్రం ఈ వరలక్ష్మికి ముచ్చటేస్తుంది! ఎంతలా ఎదిగిపోతున్నారో!!
చదువుల్లో మీరే టాపు.
ర్యాంకుల్లో మీదే గ్రాపు.
కొలువుల్లో రాణిస్తున్నారు.
కోర్టుల్లో వాదిస్తున్నారు.
చట్ట సభల్లోనూ కోటా కొట్టేశారు.
ఎంత ఎత్తుకు ఎదిగినా..
అమ్మగా మీకు మీరే సాటి.
బిడ్డగా అమ్మకు వరం.. నాన్నకు భాగ్యం.
ఈ తరం లక్ష్ములు సాధించిన విజయాలు ఎన్నని చెప్పమంటావ్!
పారిస్‌లో మన భారత కీర్తి పతాకను రెండుసార్లు రెపరెపలాడించిన మను బాకర్ విజయలక్ష్మి అంశ అనకుండా ఎలా ఉండగలను.
అధ్యక్ష పోరులో టెంపరి ట్రంప్‌ను ఢీ కొడుతున్న కమలా హారిస్ ఎన్నికల్లో గెలిస్తే... అమెరికా ఆది లక్ష్మి కాకుండా ఉంటుందా!
గగనాంతర రోదసిలోకి దూసుకుపోయిన వ్యోమగామిని సునీతా విలియమ్స్ ధైర్యలక్ష్మికి ప్రతిరూపమే!!
వయనాడ్ విధ్వంసంలో వారధి కట్టి.. ఎందరో బిడ్డల ప్రాణాలను కాపాడిన మేజర్ సీతా అశోక్ షెల్కేను సంతాన లక్ష్మిగా ఆరాధించొచ్చు.
భారత సైన్యానికి చెందిన వైద్యసేవల విభాగం డైరెక్టర్ జనరల్‌గా ఎంపికైన సాధనా సక్సేనా.. ఆరోగ్యాన్ని అనుగ్రహించే గజలక్ష్మికి ప్రతినిధి!!
సేంద్రియ సాగులో దేశానికి దిక్సూచిగా నిలిచి, మేలు రకం దేశీయ వంగడాలను జాతికి పునరంకితం చేస్తున్న రహీబాయి పోపెరే ధాన్యలక్ష్మికి నిండురూపం.
చదువే ఆడపిల్లకు అలంకారం అని, అఫ్గన్ వీధుల్లో, ఐక్యరాజ్య సమితి సదస్సుల్లో ఎలిగెత్తి చాటిన ధీశాలి మలాలా విద్యాలక్ష్మికి వారసురాలే కదా!
కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఉద్యోగాలు చేస్తూ... పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ... ఇంటిని నడిపిస్తున్న ఇల్లాలు అచ్చంగా ధనలక్ష్మే!!
ఈ అష్టలక్ష్ములను ఆవాహన చేసుకున్న వరలక్ష్మమ్మలు మీరే! మన ఆడబిడ్డలే!!
అందుకే, ఈ శ్రావణ శుక్రవారం మీకే అభినందన వాయనం ఇస్తున్నా...'
'ఇస్తినమ్మా వాయనం...' అంది వరలక్ష్మి
'పుచ్చుకుంటిమమ్మా... నీ ఆశీర్వాదం'.. అన్నది ఆ ఇంటి వరలక్ష్మి.

---

దివ్యాంగులతో జట్టుకట్టి..

# మిట్టీ కేఫ్ మొదలుపెట్టి!

**దివ్యాంగులను** చూసి మానవత్వం ఉన్నవారంతా జాలిపడటం సహజం. కానీ వారిలోని ప్రతిభను గుర్తించి ఉపాధి కల్పించడం మాత్రం అలీనాకే సాధ్యమైంది. దివ్యాంగులను ఉద్యోగులుగా, ఆంత్రప్రెన్యూర్లుగా చూడాలన్నది ఆమె సంకల్పం. అందుకోసం 'మిట్టీ కేఫ్' నెలకొల్పింది. ఒక్క కేఫ్‌తో ప్రారంభమైన ప్రయాణం దేశమంతటా విస్తరించి ఓ సామ్రాజ్యంగా ఎదిగింది. ఈ అద్భుత విజయానికి పునాదులు వేసింది బెంగళూరుకు చెందిన అలీనా ఆలమ్.

దివ్యాంగుల ప్రతిభకు పట్టం కట్టాలనే దృఢసంకల్పంతో మిట్టీ కేఫ్‌ని ప్రారంభించింది అలీనా. 2017లో ప్రారంభమైన మిట్టీ కేఫ్ దేశవ్యాప్తంగా పదుల సంఖ్యలో ఔట్‌లెట్లు, వందలాది ఉద్యోగులతో విజయవంతంగా కొనసాగుతున్నది. దివ్యాంగుల కోసం పనిచేసే బెంగళూరులోని 'సమర్థన' ట్రస్ట్‌లో అలీనా ఇంటర్న్‌షిప్ ప్రోగామ్ చేసింది. అదే సమయంలో ఆమెకు 'మిట్టీ కేఫ్' ఆలోచన వచ్చింది. సోషల్ ఆంత్రప్రెన్యూర్‌గా ప్రయాణం ప్రారంభించాలని భావించింది. విషయం తెలిసి ఇంట్లోవాళ్లు 'పెండ్లి చేసుకో లేదా ఉద్యోగం చెయ్' అన్నారు. అలీనా మాత్రం వెనక్కి తగ్గలేదు. దాతల సహకారంతో హుబ్లీలో ఓ చిన్నషెడ్‌లో తొలి కేఫ్ మొదలుపెట్టింది. ఈ రెస్టారెంట్‌లో పనిచేసేవారంతా దివ్యాంగులే! దానికి ఊహించని స్పందన వచ్చింది. కాలక్రమంలో 'మిట్టీ కేఫ్'లు పదుల సంఖ్యలో పుట్టుకొచ్చాయి. విమానాశ్రయాలు, కార్పొరేట్ కార్యాలయాలు, బ్యాంకు ప్రాంగణాల్లో వెలసిన కేఫ్‌లలో దివ్యాంగులు దివ్యంగా వండి పెడుతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 46 'మిట్టీ కేఫ్'లు నడుస్తున్నాయి. గత సంవత్సరం సుప్రీంకోర్టు ప్రాంగణం, రాష్ట్రపతి భవన్, ఐఐఎం–బెంగళూరులో 'మిట్టీ కేఫ్'లను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా మరిన్ని కేఫ్‌లు ప్రారంభిస్తామని చెబుతున్నది అలీనా. ఆమె ఆలోచనను ప్రసిద్ధ పత్రిక ఫోర్బ్స్ కొనియాడింది. అండర్ 30 ఏషియన్ విమెన్ ఆంత్రప్రెన్యూర్ల జాబితాలో ఆమెకు చోటు కల్పించింది.



# ఇటాలియన్ సొగసు

సాంకేతికత పుణ్యమా అని సంస్కృతులు, సంప్రదాయాలతోపాటు ఆభరణాలూ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. కొన్ని దేశాల సంప్రదాయ ఆభరణాలు అతివలను మరింత ఆకట్టుకుంటున్నాయి. వాటిలో ఒకటే ఇటాలియన్ జువెలరీ. తక్కువ బంగారంతో ఎక్కువ మెరుపునిచ్చే ఇవి స్ప్రింగ్ జువెలరీగా ఆధునిక మగువల మనసు దోచేస్తున్నాయి.









నగ ధగలు





**బంగారు** ఆభరణాలను ఎంచుకునే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా పరిశీలించేది వాటి బరువు. ఎంత బరువు నగలైతే అంత ఎక్కువ ధర. కాబట్టి, భారీ ఆభరణాలను ధరించాలని ఉన్నా వాటి ధరను బట్టి కొనేందుకు సాహసించరు. కానీ తక్కువ బంగారంతో పెద్దగా కనిపించే నగల్ని తీసుకోవాలంటే మాత్రం ఇటాలియన్ జువెలరీ సరైన ఎంపిక. ఈ ఆభరణాలు సన్నని తీగలాంటి డిజైన్లలో అందుబాటులో ఉంటాయి. నాజూకుగానే కాదు, అందంగా, ఆకర్షణీయంగానూ ఉండటంతో మహిళలను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయివి. ముఖ్యంగా ఆధునిక మహిళల ఫ్యాషన్ దుస్తులపైకి చక్కగా నప్పుతున్నాయి. ఆకులు, తీగలు, పువ్వుల డిజైన్లతో కూడిన చెవికమ్మలు, గాజులు, కంఠాభరణాలు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లు వీటిలో అందుబాటులో ఉన్నాయి. ఇక, ఇటాలియన్ నగలకి భారతీయ నగిషీలు అద్దినవే ఇండో ఇటాలియన్ ఆభరణాలు. ఇటాలియన్ డిజైన్లకి నల్లపూసలు, మీనాకారీ, ఎనామిల్ మెరుపుల్ని జతచేసి వీటిని తయారు చేస్తారు. ఇవి సంప్రదాయ దుస్తులపైకి కూడా చక్కగా నప్పుతాయి. అందరికీ అందుబాటులో ఉండేలా వెండితోనూ ఈ తరహా నగల్ని తయారు చేస్తున్నారు. రంగురంగుల రాళ్లు, వజ్రాలు పొదిగిన ఇటాలియన్ సిల్వర్ జువెలరీ కూడా భలే ఆకట్టుకుంటున్నది. మీరూ ట్రై చేస్తారా మరి!

---

## నమస్తే తెలంగాణ ముల్కనూరు సాహితీ పీఠం



## కథల పోటీ 2023-24 విజేతలు

| ప్రథమ బహుమతి | ద్వితీయ బహుమతులు (2) | |
|---|---|---|
| రూ॥ 50,000 | రూ॥ 25,000 | |
| గెలుపొందిన కథ | గెలుపొందిన కథలు | |
| అమ్మ చిరునామా | ఇసుక తైలం | ఒక మిలంతి కల |
| డా. ఎం. కోటేశ్వర రావు | సమ్మెట ఉమాదేవి | మల్లిపురం జగదీశ్ |

**తృతీయ బహుమతులు (3) రూ॥ 10,000**

| | | |
|---|---|---|
| 1 | డేగ | బొడ్డేడ బలరామ స్వామి |
| 2 | రిశ్తే | సయ్యద్ గఫార్ |
| 3 | చేజారి పోనీకు | గుమ్మడి రవీంద్రనాథ్ |

**రూ॥లు 5,000 బహుమతులు (10)**

| | | |
|---|---|---|
| 1 | పోటెత్తిన అల | సూర్య గండ్రకోట |
| 2 | కిస్మత్ | స్ఫూర్తి కందివనం |
| 3 | కుల కస్సి | డా. కాలువ మల్లయ్య |
| 4 | ఆశ బరువు తూయగలమా? | కె.వి. సుమలత |
| 5 | అమ్మ పుట్టిల్లు | నెల్లుట్ల రమాదేవి |
| 6 | రూపాంతరం | చింతకింది శివశంకర్ |
| 7 | వెన్ యూ రియలైజ్ దట్ | అరుణ్ కుమార్ ఆలూరి |
| 8 | అనుకోకుండా అలా | మాచిరాజు కామేశ్వర రావు |
| 9 | జెట్ట రోగం | క్రాంతి శివరాత్రి |
| 10 | అక్రోధేన జయేత్ క్రోధం | ఉమా మహేశ్ ఆచాళ్ల |

**రూ॥లు 3,000 బహుమతులు (20)**

| | | |
|---|---|---|
| 1 | సహజం | ఆకెళ్ల సూర్యనారాయణ మూర్తి |
| 2 | షీరో | డా. చెల్లపిల్ల సూర్య లక్ష్మి |
| 3 | ఒకరికొకరు | పట్ల యాదగిరి (గిరిపట్ల) |
| 4 | దైవం మనుష్య రూపేణా! | సూరిశెట్టి వసంత కుమార్ |
| 5 | తడబడిన జ్ఞాపకం | సలీం |
| 6 | చిరంజీవి | సౌందర్య తేజ కోరా |
| 7 | మొ'గే'డు | పి. చంద్రశేఖర ఆజాద్ |
| 8 | నాన్న టికెట్ | మంజీత కుమార్ |
| 9 | అంతర్నేత్రం | ఎస్వీ కృష్ణ |
| 10 | తప్పిపోయిన కూతురు | జి. లక్ష్మి |
| 11 | ఒక దీపం వెలిగింది | గాజోజు నాగభూషణం |
| 12 | ఆకలి | సుజల గంటి |
| 13 | దేవర | ఎస్. నాగేందర్‌నాథ్ రావు |
| 14 | రీసైక్లింగ్ | డా. ఎ. సంతోష్ రెడ్డి |
| 15 | కొండెక్కని దీపం | ఎస్. మౌనిక |
| 16 | మనసా ఎటులోర్తునే.. | పి.ఎస్. నారాయణ |
| 17 | చేజారిన జ్ఞాపకం | శ్రీ మానస (జన్ను లక్ష్మి) |
| 18 | సావాసం | నెల్లుట్ల రుక్మిణి |
| 19 | సోగణ్ | బి. కళాగోపాల్ |
| 20 | ఆర్తి | అనిసెట్టి శ్రీధర్ |

**రూ॥లు 2,000 బహుమతులు (24)**

| | | |
|---|---|---|
| 1 | అమ్మ ఒడికి | ఇ. కోటేశ్వర రావు |
| 2 | జాతర | పి.వి. అన్నాజీ రావు |
| 3 | మనసున మనసై | లక్ష్మి గాయత్రి |
| 4 | కరిగిన మేఘం | కడెం లక్ష్మి ప్రశాంతి |
| 5 | నా బలగం | డా. శ్రీదేవి శ్రీకాంత్ |
| 6 | వాడు వెళ్లిపోయాడు | కాంచనపల్లి గోవర్ధన్ రాజు |
| 7 | అంతర్యామి | కె.వి.వి. సత్యనారాయణ |
| 8 | తా(అ)ళి బంధం | ఉరిమల్ల సునంద |
| 9 | తెలుగు మాస్టారు | లక్ష్మి మదన్ |
| 10 | ఈశ్వర్ అల్లా తేరో నామ్ | డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి |
| 11 | మార్పు | గీత కురుగంటి (హంసగీతి) |
| 12 | పస్తిని | కె.వి. మేఘనాథ్ రెడ్డి |
| 13 | ఖటా్న | పిన్నంశెట్టి కిషన్ |
| 14 | సిగ్గు! సిగ్గు! సిగ్గు!! | సింహ ప్రసాద్ |
| 15 | రక్తసంబంధం | ఎం. సూర్యప్రసాదరావు |
| 16 | పర్ణశాల | పంతంగి శ్రీనివాస రావు |
| 17 | మంచి మనసుకు మంచి రోజులు | సి.ఎన్. చంద్రశేఖర్ |
| 18 | మనస్విని | విజయార్కె |
| 19 | వేద శృతి | శ్రీవల్లి భాస్కర్ |
| 20 | పీరియడ్ టైం | నల్లపాటి సురేంద్ర (స్వీట్ సురేంద్ర) |
| 21 | సమ్మెట దెబ్బల చప్పుడు | రవి తేజ సిరిపురం |
| 22 | మైదాకు | ఝాన్సీ లక్ష్మి జాష్టి |
| 23 | కన్నీటి కత్తులు | కొండపల్లి నీహారిణి |
| 24 | యావజ్జీవం హో ష్యామి | గంటి రమాదేవి (జి. ఎస్. శర్మ) |

**విశిష్ట కథకుల గుర్తింపు (8)**

| | | |
|---|---|---|
| 1 | ఈ దేవుళ్ల దారుల్లో | వేణు మరీదు |
| 2 | గబ్బిలం.. ది అన్‌టచబుల్ | డా. ఎం. సుగుణ రావు |
| 3 | అలౌకికం | తులసి బాలకృష్ణ |
| 4 | సమాధానం లేని ప్రశ్న | నామని సుజనా దేవి |
| 5 | సంతకం | జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి |
| 6 | మేరా బాప్ ఖయ్యూం | హుమాయూన్ సంఘీర్ |
| 7 | లచ్చిమి | కె. ఆనందా చారి |
| 8 | కిష్కింధ కాండ | చందు తులసి (చంద్రశేఖర్) |